# బెల్లంపల్లి నియోజకవర్గంలో 81.19 %పోలింగ్



కాసిపేట : ముత్యంపల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య




వేమనపల్లి : నీల్వాయిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీపీ రెమా రాజేశ్వరి



నెన్నెల : తల్లి ఆశీర్వాదం తీసుకుంటున్న చిన్నయ్య

బెల్లంపల్లి, నవంబర్ 30: బెల్లంపల్లి నియోజకవర్గంలో 81.19 పోలింగ్ శాతం నమోదైంది. మొత్తం 1,40,732 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 70,904, మహిళలు 69,823 మంది, ఇతరు లు ఐదుగురు ఓటు వేశారు. ఉదయం ఏడు గంటల నుంచే ఓటర్లు క్యూలైన్లలో బారులు తీరారు. 11 గంటల నుంచి ఈ క్యూలైన్ మరింతగా పెరిగింది. ఉదయం ఏడు గంటల నుంచి తొమ్మిది గంటల వరకు 9.54 పోలింగ్ శాతం నమోదైంది. పురుషులు 9043, మహిళలు 7490 మంది మొత్తం 16,534 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 11 గంటల వరకు 25.38 శాతం పోలింగ్ నమోదు కాగా మొత్తం 43,991 మంది, పురుషులు 22,068, మహిళలు 21922 ఓటు వేశారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు పురుషులు 39,242, మహిళలు 40,647, ఇతరులు ఇద్దరు మొత్తం 79, 891తో 46.09తో పోలింగ్ శాతం నమోదైంది. మూడు గంటల వరకు 65.09 శాతం నమోదు కాగా మొత్తం 1,12,816 మంది, పురుషులు 54,586, మహిళలు 58,227 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బజార్ ఏరియా పాఠశాలలోని 99వ పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరాయించడంతో గంట వరకు ఓటర్లు క్యూలైన్‌లో నిల్చున్నారు. కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలు చేశారు. కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు విశ్వజిత్ దత్తా పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. 4 గంటల వరకే పోలింగ్ సమయం ఉండడంతో చాల మంది పోలింగ్ కేంద్రాలకు వచ్చి పోలీసులు అనుమతించకపోవడంతో వెనుదిరిగి వెళ్లి పోయారు. అప్పటికే కేంద్రాల్లో ఓటర్లు రాత్రి ఏడు గంటల వరకు ఓటు వేశారు.

**నెన్నెలలో ప్రశాంతంగా పోలింగ్**

**జెండావెంకటాపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న**

**ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య**

నెన్నెల, నవంబర్ 30 : నెన్నెల మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మహిళలు అత్యధికంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. హైదరాబాద్, బెంగుళూర్,తర పట్టణ ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు గ్రామాలకు వచ్చి ఓటు వేశారు. వృద్ధుల కోసం ప్రత్యేకంగా ఎన్నికల అధికారులు ఆటోలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద ట్రైసైకిల్ ఏర్పాట్లు చేశారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. బెల్లంపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దుర్గం చిన్నయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి స్వగ్రామం అయిన జెండావెంకటాపూర్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**కన్నెపల్లి మండలంలో..**

కన్నెపల్లి,నవంబర్ 30 : మండలంలో మెట్‌పల్లి, నాయకునిపేట, లింగాల లాంటి మారుమూల ప్రాంతాల్లో సాయుధ బలగాలతో పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు నిర్వహించారు. ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

**అధికారుల హామీతో వరిపేటలో పోలింగ్...**

కాసిపేట, నవంబర్ 30 : కాసిపేట మండలంలోని కొత్త వరిపేట, పాత వరిపేట గ్రామాల్లో ప్రజలు ఎన్నికలకు దూరంగా ఉంటామని ప్రకటించారు. తమ గ్రామాన్ని గ్రామ పంచాయతీగా చేయాలని డిమాండ్ చేశారు. దీంతో గ్రామస్తుల వద్దకు చేరుకున్న తహసీల్దార్ భోజన్న, ఎంపీవో నాగరాజు గ్రామస్తుల సమావేశం నిర్వహించి వారితో చర్చించారు. తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి నివేదించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



బెల్లంపల్లి : జిల్లా పరిషత్ పాఠశాల వద్ద బారులు తీరిన ఓటర్లు

**ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు**

వేమనపల్లి, నవంబర్ 30 : మండలంలోని 22 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 87.99 శాతం పోలింగ్ నమోదైనట్లు అసిస్టెంట్ ఎన్నికల అధికారి, మండల తహసీల్దార్ సదానందం తెలిపారు. మొత్తం 14699 మంది ఓటర్లు ఉండగా 12934 మంది ఓటు వేశారు. నీల్వాయి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 197 పోలింగ్ కేంద్రాన్ని ఆదర్శ పోలింగ్ కేంద్రంగా చేయడంతో ఇక్కడి వసతులు ఓటర్లను ఆకట్టుకున్నాయి. బెలూన్‌లు, పూలతో కేంద్రాన్ని అందంగా ముస్తాబు చేశారు. సాయంత్రం 4 గంటల తర్వాత కూడా పోలింగ్ కేంద్రంలో ఉన్న వారికి ఓట్లు వేసే అవకాశం కల్పించారు. వృద్ధులు, దివ్యాంగులకు వీల్‌చైర్లలో సహాయకులు పోలింగ్ కేంద్రాల్లోకి తీసుకువెళ్లారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు, కేంద్ర బలగాలు గట్టి బందోబస్తు నిర్వహించాయి. వేమనపల్లి, నీల్వాయి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను రామగుండం సీపీ రెమా రాజేశ్వరి పరిశీలించారు. పోలీసు బందోబస్తును పర్యవేక్షించి పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీపీ వెంట జైపూర్ ఏసీపీ మోహన్, సీఐ విద్యాసాగర్, నీల్వాయి ఎస్ఐ సుబ్బారావు ఉన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.



తాండూర్ :మాదారంలో సమయం దాటినా బారులు తీరిన ఓటర్లు

**తాండూర్ మండలంలో..**

తాండూర్, నవంబర్ 30 : మండల వ్యాప్తంగా యతీల్లో 37 పోలింగ్ కేంద్రాల్లో 78.51 శాతం నమోదైంది. 26739 ఓటర్లకు గాను 20994 మంది ఓట్లు వినియోగించుకున్నారు. తాండూర్‌లో 123 పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరాయించి 20 నిమిషాల పాటు ఓటింగ్ ఆలస్యం జరిగింది. మాదారంలో 132 పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించిల గంట పాటు ఓటింగ్ ఆలస్యం జరిగింది. తాండూర్ హైస్కూల్‌లో 127 పోలింగ్ బూత్‌లో, మాదారంలో 131 పోలింగ్ బూత్‌లో రెండు చోట్ల నాలుగు గంటలు దాటినా సుమారు మూడు వందల మంది ఓటర్లు బారులు తీరడంతో వారికి ఓటు వేసుకునేందుకు అవకాశం కల్పించారు. మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య, ఎమ్మెల్యే అభ్యర్థులు దుర్గం చిన్నయ్య, గడ్డం వినోద్, తాండూర్ తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య, బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, మండలంలోని ముఖ్య ప్రజాప్రతినిధులు వారి కుటుంబ సభ్యులతో కలిసి వారివారి గ్రామాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం తాండూర్ మండల వ్యాప్తంగా ఓటింగ్ పరిస్థితిని సమీక్షించారు. తాండూర్ సర్కిల్‌కు ఎన్నికల ఇన్‌చార్జిగా వరంగల్ నుంచి వచ్చిన డీఎస్పీ పాండు ఆధ్వర్యంలో తాండూర్, మాదారం ఎస్ఐలు రాజశేఖర్, అశోక్ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు.



కన్నెపల్లి : మెట్‌పల్లిలో ఓటు వేసేందుకు వస్తున్న వృద్ధురాలు

**కాసిపేటలో 78 శాతం పోలింగ్ నమోదు**

కాసిపేట, నవంబర్ 30 : కాసిపేట మండలంలోని మొత్తం 35 పోలింగ్ కేంద్రాలో మొత్తం 78 శాతం పోలింగ్ నమోదైంది. ఓటర్లు 26868 కాగా 21193 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్రాను. ముత్యంపల్లి పోలింగ్ కేంద్రాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కాసిపేట మండలంలోని 1వ పోలింగ్ కేంద్రం వెంకటాపూర్‌లో 88 శాతం, 2వ కేంద్రం అరడిపల్లిలో 79 శాతం, 3వ కేంద్రం సోనాపూర్‌లో 95 శాతం, 4వ కేంద్రం గట్రావ్‌పల్లిలో 90.4 శాతం, దేవాపూర్‌లోని 5వ కేంద్రంలో 79 శాతం, 6వ కేంద్రంలో 75 శాతం, 7వ కేంద్రంలో 72 శాతం, 8వ కేంద్రంలో 76 శాతం, 9వ కేంద్రంలో 60.22 శాతం, 10వ కేంద్రంలో 62.21శాతం, 11వ కేంద్రంలో 71.88 శాతం, 12వ కేంద్రంలో 68.75 శాతం, 13వ కేంద్రంలో 79.14 శాతం, 14వ కేంద్రం మల్కేపల్లిలో 85.63 శాతం, 15వ కేంద్రం రొట్టెపల్లిలో 88.97 శాతం, ధర్మారావుటలో 16వ కేంద్రంలో 80.3 శాతం, 17వ కేంద్రంలో 81 శాతం, 18వ కేంద్రం పల్లంగూడలో 83 శాతం,19వ కేంద్రం కోనూర్‌లో 78.9 శాతం, 20వ కేంద్రం కోటిమచేను 85.5 శాతం, 21వ కేంద్రం రేగులగూడ 84 శాతం, 22వ కేంద్రం కొండాపూర్‌లో 85.71 శాతం, ముత్యంపల్లిలోని 23వ కేంద్రంలో 79.4, 24వ కేంద్రంలో 83 శాతం, 25వ కేంద్రంలో 80 శాతం, కాసిపేటలోని 26వ కేంద్రం 76.7 శాతం, 27వ కేంద్రం 80 శాతం, 28వ కేంద్రం 80 శాతం, 29వ కేంద్రం 68 శాతం, 30వ కేంద్రంలో 79 శాతం, 31వ కేంద్రంలో 81.6 శాతం, 32వ కేంద్రంలో 82.26 శాతం, 33వ కేంద్రం పాత వరిపేటలో 78.5 శాతం, పెద్దనపల్లిలో 34వ కేంద్రంలో 69 శాతం, 35వ కేంద్రం 69 శాతం ఓట్లు నమోదయ్యాయి.

**బెల్లంపల్లి మండలంలో..**

బెల్లంపల్లిరూరల్, నవంబర్ 30: బెల్లంపల్లి మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కాసిరెడ్డిపల్లిలో ఆదర్శ మహిళా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చంద్రవెల్లిలోని 84,85 పోలింగ్ కేంద్రంలో ఉదయం 10 గంటల సమయంలో ఈవీఎం మిషన్‌లు మొరాయించడంతో 15 నిమిషాలు ఓటింగ్ నిలిచిపోయింది. ఓ బాలింత దవాఖాన నుంచి తన చిన్నారితో ఆటోలో నేరుగా పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు వేసి స్థానికులను అశ్చర్యపర్చింది.



తాండూర్ : మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న యువత



నెన్నెల : గొల్లపల్లిలో ఓటు వేసిన యువతులు





బెల్లంపల్లి రూరల్ : అంకుశం, చాకెపల్లి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు